https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / ఏప్రిల్11 / 2023
https://vijayamdaily.com

# కేసిఆర్ పాలన లిక్కర్ లీకేజీల పాలన

- టీఎస్పీఎస్సీ లీకేజ్ పై సిబిఐతో విచారణ జరిపించాలి
- లీకేజీ పై సమగ్ర విచారణ కోరుతూ 18 జరిగే మహా ధర్నాని జయప్రదం చేయండి
- నిరుద్యోగుల ఘోష అఖిలపక్ష భరోసా కార్యక్రమం జయప్రదం చేయండి
- అఖిలపక్ష సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం

2లో..




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

టీఎస్పీఎస్సీ లీకేజీ వ్యవహారంపై సిబిఐ తో విచారణ జరిపించాలని పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని టిఎస్పిఎస్సి చైర్మన్ సభ్యులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల పిలుపులో భాగంగా జరుగుతున్న దశలవారీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో కాంగ్రెస్,ప్రజాపంద న్యూ డెమోక్రసీలు ఆమ్ ఆద్మీ బిఎస్పి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సదస్సులో లిలిప్రొఫెసర్ కోదండరాంలిలి ముఖ్యంగా పాల్గొని ప్రసంగిస్తూ నీళ్లు నిధులు నియమకాల కోసం వచ్చిన తెలంగాణలో నియమకాలు ఎలక్షన్ సంవత్సరం 80% నోటిఫికేషన్ ఇచ్చి పేపర్లను సైతం ఆదాయం మార్చి బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటున్న దుర్మార్గమైన పాలన కేసీఆర్ ది అని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన మొత్తం కమిషన్లు దండుకోవటం తప్ప మరేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. ఈ 8 ఏళ్ల పాలనలో లికెసిఆర్ పాలనను లీకేజీ లిక్కర్ పాలనగా ఆయన అభివర్ణించారు. ఉపాధి ఉద్యోగాలు కోసం లక్షల మంది విద్యార్థులు కష్ట నష్టాలు కోర్చి



# నన్నేం చేయలేరు..!

## వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని అసెంబ్లీ గేట్లు తాకనీయన్

- బీఆర్ఎస్ అభ్యర్థిని ఒక్కరినైనా అసెంబ్లీ గేటు తాకనివ్వను
- రాబోయే ఎన్నికల్లో గెలిచేదంతా పొంగులేటి టీమే
- పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు కృతజ్ఞతలు
- రావణాసురుడి చెర నుంచి విముక్తి లభించింది
- పాలేరు ఉప ఎన్నిక సందర్భంగా బతిలాడి చేర్పించుకున్నారు
- ఎన్నోసార్లు మాయమాటలు చెప్పి మోసం చేశారు
- ఎన్నో ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేశా
- ప్రజా బలం ఉన్న నన్ను ఏం చేయలేరు
- భవిష్యత్తులో నేనేంటో చూపిస్తా
- అతి త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తా
- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కొత్తగూడెంలో 2014లో ఒక సీటు గెలిచారు.. 2018లో ఖమ్మంలో ఒక సీటును గెలిచారు.. 2023లో ఉమ్మడి జిల్లానుంచి ఒక్కరంటే ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం తర్వాత పొంగులేటిని, జూపల్లిని పార్టీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పొంగులేటి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఎన్నో విషయాల్లో కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి మోసపోయానని.. పార్టీలో చేరిన చాలా కాలం తర్వాత వీరి గురించి తెలిసి జ్ఞానోదయం అయిందనన్నారు. ఎన్నో విషయాలల్లో తనను వాడుకొని నమ్మక ద్రోహం చేశారని ధ్వజమెత్తారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించే శక్తి పొంగులేటికి లేదు

- 10కి పది సీట్లు మనమే గెలుస్తాం
- క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

2లో..

కూసుమంచి, ఏప్రిల్10(విజయం న్యూస్):

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించే సత్తా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి లేదని ఎమ్మెల్యే కందాల అన్నారు.





## పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శలు

### మృతుల కుటుంబాలకు నామ ఓదార్పు

2లో..

ఖమ్మం, ఏప్రిల్ 10 (విజయం న్యూస్):

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ లో ఏపూరి హర్ష వర్ధన్ కుటుంబాన్ని పరామర్శించారు. హర్షవర్ధన్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హర్ష వర్ధన్ తండ్రి ఏపూరి రామారావు - ప్రమీల దంపతులు,

# నన్నేం చేయలేరు..!



**మొదటి పేజీ తరువాయి..**

పొంగులేటి పార్టీలోనే లేనన్నారని.. పార్టీలో లేని వ్యక్తిని ఇప్పుడు ఎట్లా సస్పెండ్ చేస్తారని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో తనలాంటి అసంతృప్త నేతలను ఏకం చేసి తానేంటో చూపిస్తానన్నారు. మొత్తానికి రావణాసురుడి కబంధ హస్తాలనుంచి ఇన్నాళ్లకు విముక్తి కలిగి భద్రాద్రి శ్రీరాముడి పాదాలను తాకే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. తాను ఎప్పుడు ప్రజల క్షేత్రంలోనే ఉంటానని.. ఇకపై కూడా ప్రజల్లోనే తేల్చుకుంటాన్నారు.

## కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబమైంది

వేటి కోసమైతే తెలంగాణ యువత ఆరాటపడ్డదో.. నీళ్లు, నిధులు, నియమకాల కోసం పోరాటం చేశారో... ఎవరికి ఏమేమి వచ్చాయో తెలియదు కానీ.. కల్వకుంట్ల కుటుంబానికి మాత్రం అద్భుతంగా అన్నీ వచ్చాయన్నారు. తెలంగాణ బంగారు తెలంగాణ కాకపోయినా.. వారి కుటుంబం మాత్రం బంగారు కుటుంబం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది విద్యార్థులు, యువకులు ఆత్మ బలిదానాలు చేశారని, ఎంతో మంది మేధావులు, కవులు, కళాకారులు, యువత ఉద్యోగ సంఘాల నుంచి గ్రామీణ ప్రాంతాంలో ఉన్న చివరి వ్యవసాయ కార్మికుడి వరకు ఉద్యమంలో కదం తొక్కితేనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. సాధించుకున్న తెలంగాణలో అధికారం ఇచ్చి ముఖ్యమంత్రిని చేస్తే తెలంగాణ సమాజాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. తెలంగాణ వనరులను, ప్రజల కష్టార్జితాన్ని దోచుకోని లక్షలాది కోట్లకు అధిపతి అయి కేసీఆర్ అమరవీరుల ఆశయాలను అపహాస్యం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. జయశంకర్ లాంటి మహానుభావులు అందించిన సిద్ధాంతాలను తుంగలో తొక్కారన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుతోనే కేసీఆర్ పతనం ప్రారంభమైందన్నారు.

## మాయమాటలతో మభ్య పెడుతున్నారు

గత ఎన్నికల్లో తనకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా ఓ అభ్యర్థికి ఇచ్చి తననే గెలిపించాలని చెప్పినా పార్టీ కోసం గెలిపించానని, ఆ తర్వాత రాజ్యసభ సీటు కూడా ఇవ్వకుండా అవమాన పరిచారన్నారు. నాతో పాటు ఎంతోమంది నాయకులను తడి గుడ్డతో గొంతు కోయాలని చూశారని ధ్వజమెత్తారు. 2018లో ఎన్నికల తర్వాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం గెలుపుకోసం ఎంతో కృషిచేశానన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా తన మనుషులకు ఒక్క సీటు సైతం ఇవ్వలేదన్నారు. గత సింగరేణి ఎన్నికల్లో తాను ఎంతో కృషి చేసి గెలిపించిన విషయం వాస్తవం కాదా అన్ని సీఎంను ప్రశ్నించారు. ఎన్నికల్లో మీ పార్టీ కోసం పనికొచ్చిన శ్రీనివాసరెడ్డి ఇప్పుడు పనికి రాకుండా పోయాడా అని మండిపడ్డారు. మీరు చెప్పిన మాటలన్నీ మేడిపండు మాటలని ఆనాడు గ్రహించలేక పోయానని... ఎంతో మంది మేధావులు, యోధానుయోధులు వల్లే తెలంగాణ సిద్ధించిందని.. వారందరినీ మీరు అవమానించింది వాస్తవం కాదా అన్నారు.

## బతిలాడి ఆహ్వానించలేదా..?

పాలేరు ఉప ఎన్నికల్లో నేను లేకపోతే అక్కడ గెలవడం కష్టమని.. వైసీపీలో రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉన్న తనను పార్టీలోకి బతిలాడి ఆహ్వానించారని, తనతో పాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలను కూడా పార్టీలో చేర్పించుకున్నారని, వందలాది ప్రజాప్రతినిధులు సైతం తమతో కలిసొచ్చారన్నారు. పాలేరు ఉప ఎన్నికల సందర్భంగా కేటీఆర్ తన ఇంటికి వచ్చి టీఆర్ఎస్ లో చేరి బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. వారి మాటలు నమ్మి తనతో పాటు ఉన్న ప్రజాప్రతినిధులు, శ్రేణులు కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. అనంతరం పాలేరు ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థిని కనీవిని ఎరుగని రీతిలో గెలిపించుకున్నామన్నారు. ఆ తర్వాత వీరి నిజస్వరూపం ఏంటో బయటపడిందన్నారు.

## కేటీఆర్ కోసమే ఇంతకాలం ఉన్నా

నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న తనను, తనను నమ్మకున్న వేలాది మందిని ఎన్నోసార్లు ఇబ్బందులకు గురిచేశారని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, చివరికి నా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసినా తాను నమ్మిన సిద్ధాంతాన్ని వదలనన్నారు. తన చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు ప్రజల్లోనే ఉంటానన్నారు. శ్రీనివాసరెడ్డిని బంధించి చెరసాలలో పెట్టాలని చూస్తున్నారని.. తాను ప్రజల గుండెల్లో ఉన్నానని.. ఎవరూ ఏమీ చేయలేరన్నారు.. 2013కు ముందు వరకు తనకు రాజకీయ చరిత్ర లేదని తెలిపారు. అలాంటి నాకు ఈనాడు లక్షలాది మంది జనం అభిమానం తనకు ఉందన్నారు. తనను ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా కేవలం కేటీఆర్ గురించే బీఆర్ఎస్ పార్టీలో ఇంతకాలం ఉన్నానన్నారు.

## అసంతృప్తితో రగిలిపోతున్నారు

ప్రజాబలాన్ని ఎవరూ ఆపలేరని చెప్పడానికి హుజూరాబాద్ ఉప ఎన్నికే నిదర్శనమని... మీ పార్టీలో ఉన్న ముఖ్య నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంత మంది చిత్తశుద్ధితో మీరు గెలవాలని చూస్తున్నారో పరిశీలించుకోవాలని శ్రీనివాసరెడ్డి చెప్పారు. మీ సొంత పార్టీ నాయకులే మీ మీద తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. కొద్దిరోజుల్లో అది స్పష్టంగా చూడబోతున్నారన్నారు. ఎన్నో రోజుల నుంచి సస్పెండ్ చేయని మీరు కొత్తగూడెం సభతో ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పాలని.. కనీసం షోకాజ్ నోటీసు ఇవ్వకుండా సస్పెండ్ చేశారని.. మీరు సస్పెండ్ చేసిన తీరు సరైందికాదన్నారు.

## సమయం ఆసన్నమైంది

పాలేరులో బీఆర్ఎస్ పార్టీతో మొదలైన తన ప్రస్థానం కొత్తగూడెం శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనంతో ముగిసిందని, సోమవారం ఉదయాన్నే బీఆర్ఎస్ పార్టీ నన్ను సస్పెండ్ చేస్తూ ప్రకటన చేయడం జరిగిందన్నారు. పార్టీకి 2018 ఏప్రిల్ నెలలో రమ్మన్నది వారేనని.. సరిగ్గా ఏడేళ్ల తరువాత అదే ఏప్రిల్ నెలలో పార్టీ నుంచి పొమ్మంటున్నదీ వారే అన్నారు. పార్టీలో పొంగులేటికి సభ్యత్వమే లేదన్నారని, అసలు సస్పెన్షన్లే బీఆర్ఎస్ లో ఉండవని అన్న పార్టీ పెద్దలు తనను సస్పెండ్ చేస్తూ ప్రకటన చేయడం విడ్డూరమన్నారు. మూడున్నర నెలలుగా బీఆర్ఎస్ పై తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నా.. ఇప్పుడు సస్పెండ్ చేయడం హాస్యాస్పదమన్నారు. ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాలనే మలుపుతిప్పే ప్రయత్నం చేస్తానని... సమయం ఆసన్నమైందని, అన్నిజిల్లాల్లో తనలాగా బాధపడే అందరినీ కలిసి వారితోనే నిర్ణయం తీసుకుంటానన్నారు. అతికొద్ది రోజుల్లోనే జెండా, ఎజెండా. ప్రకటించబోతున్నాను సిద్ధంగా ఉండండంటూ ఈ సందర్భంగా పొంగులేటి చెప్పారు.



# బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించే శక్తి పొంగులేటికి లేదు

**మొదటి పేజీ తరువాయి..**

సోమవారం కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో అధిష్టానం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా మంచిగా ఉన్న పార్టీ ఇప్పుడు బాగలేదా..?డవలఫ్ మెంట్ కోసమే నేను ఆనాడు పార్టీ మారిన ఎవరినీ, నొప్పించకుండా ప్రజల కోసం పని చేస్తున్న, ఆనాడు కాంగ్రెస్ పోటీలో లేకపోవడంతో నే శ్రీనివాస రెడ్డి గెలిచారు. ఎవరికి నచ్చిన పార్టీలోకి వారు పోవచ్చు. ఎవరైనా ప్రజా తీర్పు గౌరవించాలి. టిఆర్ఎస్ పార్టీ ని ఓడగొట్టే శక్తి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లేదు రానున్న ఎన్నికల్లోఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, రూరల్ జెడ్పిటిసి వరప్రసాద్, తిరుమలాయ పాలెం మండల టిఆర్ఎస్ అధ్యక్షులు, కూసుమంచి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు, భాష బోయిన వీరన్న, వేముల వీరయ్య, టిఆర్ఎస్ మండల కార్యదర్శి ఎండి ఆసీఒ పాషా, మాజీ మండల అధ్యక్షులు చాట్ల పరుశ్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ పాలన లిక్కర్ లీకేజీల పాలన

**మొదటి పేజీ తరువాయి..**

చదువుతుంటే పాలకులు నిర్లక్ష్యం కారణంగా వారి జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లిపోట్లనాగేశ్వరావులి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన నియమకాలన్నీ కూడా పేపర్లు అమ్మి ఉద్యోగాలు అమ్ముకున్న దౌర్భాగ్యస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉండిందని ,కెసిఆర్ పార్టీలను ప్రజలను నిరంతరం మోసం చేసే చేస్తున్నాడని ఆయన అన్నారు 8 ఏళ్ల కాలంలో జరిగిన అన్ని నియమకాలపై సమగ్ర న్యాయవిచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అనంతరం లిప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ సాహూ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్ గిరిలు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నలమూరు తిరుమలరావు లులి మాట్లాడుతూ నిరుద్యోగుల గోష అఖిలపక్ష భరోసా యాత్ర పేరిట 18 వ తారీఖు నాడు హైదరాబాదులో జరుగుతున్న అఖిలపక్ష మహాధర్నాలో వేలాదిమందిగా ప్రజలు ప్రజాసామిక వాదులు నిరుద్యోగులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారి పిలుపునిచ్చారు. అనంతరం అన్ని పార్టీల బృందం జిల్లా గ్రంథాలయంను సందర్శించి నిరుద్యోగులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగులు అఖిలపక్ష బృందానికి స్వాగతం పలికి గ్రంథాలయంలో ఉన్న సమస్యలను సవివరంగా వివరించారు అనంతరం అఖిలపక్ష పార్టీల ధర్నాలు తమ సంఘీభావం ఉంటుందని కార్యక్రమం పాల్గొంటామని విద్యార్థుల హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్,పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,నగర సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి,తెలంగాణ జన సమితి నాయకులు గోపగాని శంకర్రావు ఈ బాబు ప్రజాపందా నాయకులు ఆవుల అశోక్ ఆజాద్ వెంకటేష్, మస్తాన్ రాకేష్, రమేష్, ఉదయ్ విద్యార్థి యువజన మహిళా కార్మిక సంఘాల చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులకు సూచించిన కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 10(విజయం న్యూస్):**

గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసి లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం నుండి పిల్లి విజయ్ కుమార్, తనకు 1.10 ఎకరాల పొలం ఉన్నట్లు, ప్రక్కనున్న రైతు తన 5 గుంటల పొలాన్ని కలుపుకొని సాగు చేసుకుంటున్నట్లు, సర్వే చేయించి, తన పొలానికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరగా, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం సోమవరం గ్రామం నుండి కె. రాహుల్ సాయి, తాను వికలాంగుడినని, వికలాంగ ధృవీకరణకు సదరం క్యాంపు ఏర్పాటుకు కోరగా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కొణిజేర్ల మండలం గోపతి నుండి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తనకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే లో నష్టపోయిన పైపులకు నష్ట పరిహారం ఇప్పించగలందులకు కోరగా, పిడి, నేషనల్ హైవే కు పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం గట్టు సింగారం నుండి గుగులోతు బాలు, తనకు గన్యా తాండ సర్వే నెం. 102/1 లో 1.00 ఎకరం, 127/ఏ లో 1.1250 ఎకరం భూమి ఉన్నట్లు, అట్టి భూమిని ఖాతా నెం. 729 పాస్ బుక్ లో కలుపగలందులకు కోరగా, తహసీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం నారాయణపురం నుండి కె. కనకారావు, తనకు సర్వే నెం. 137/ఆ/2లో 0.36, సర్వే నెం. 8/ఊ/1లో 0.05 ఎకరం భూమి వారసత్వం క్రింద వచ్చిందని, పట్టేదారుగా నమోదుచేసి, పాస్ బుక్ ఇప్పించాలని కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామం నుండి ఎం. వీరస్వామి, సర్వే నెం. 218 లో 15 కుంటల వ్యవసాయేతర భూమి ఉన్నట్లు, నాలా కన్వర్షన్ కొరకు దరఖాస్తు చేసినట్లు, అనుమతికై కోరగా, పరిశీలించి, తగుచర్య చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం నుండి వంకాయల పుల్లమ్మ, సర్వే నెం. 14 లో 3.24 ఎకరాల భూమికి అసైన్డ్ పట్టా ఇప్పించుటకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామం నుండి పివివీఎస్. శివరామకృష్ణ, సర్వే నెం.లు 340/అ/అ/1, 339/అ, 334/2/28/2/1/2, 334/2/45/4/అ/2 లలో అనధికార లే అవుట్లు చేసినట్లు, గతంలో ఉన్న రహదారి ని మూసివేసి, అక్రమ ప్రహారి గోడ కట్టినట్లు తగుచర్యకై దరఖాస్తు లో కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక వికలాంగుల కాలని, రమనగుట్ట నుండి బి. రమణ, తాను పశు సంవర్ధక శాఖలో పనిచేసి, పదవీ విరమణ పొందినట్లు, తనకు పెన్షన్, పీఆర్సీ ఇంకనూ మంజూరు కాలేదని ఇప్పించగలందులకు కోరగా, జిల్లా కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. కల్లూరు మండలం చిన్న కోరుకోండి నుండి వేల్పుల అమృతమ్మ, తనకు 1999 లో ఇళ్ల పట్టా ఇచ్చినట్లు, కానీ స్థలం చూపించలేదని, చర్యకై కోరగా, తహసీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. విద్యాపురం, మధిర మండలం నుండి ఏ. బిందు, తాను ప్రమాదంలో 6 నెలల క్రితం ఎడమకాలు కోల్పోయినట్లు, సదరం క్యాంపులో స్లాట్ బుక్ కు అవకాశం కల్పించాలని కోరగా, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తమకు డీఏ విడుదల, పీఆర్సీ 2023 ఏర్పాటు, సిపిఎస్ బదులు పాత పెన్షన్ పునరుద్ధరణ తదితర డిమాండ్ లపై దరఖాస్తు సమర్పించగా, అదనపు కలెక్టర్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నిష్కలంక ప్రజానాయకుడు రజబ్ అలీ

### - పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

### - వర్ధంతి సభలో పోటు ప్రసాద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తుదిశ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి పనిచేసిన నిష్కలంక ప్రజా నాయకుడు మహ్మద్ రజబ్ అలీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. జిల్లా నుంచి ఆరుసార్లు శాసనసభకు సిపిఐ అభ్యర్థిగా ప్రాతినిథ్యం వహించిన రజబ్ అలీ పేదల అభ్యున్నతి కోసం తుది శ్వాస వరకు కృషి చేశారన్నారు. రజబ్ అలీ 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ సామాన్యమైన కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ విద్యాభ్యాస అనంతరం హైదరాబాద్లో ప్రభుత్వ ఉద్యోగిగా చేరారన్నారు.ఆనాటి తెలంగాణ పరిస్థితులను చూసి ఆంధ్రమహాసభలో చేరారని నిజాం నిరంకుశ విధానాలను ఎదిరించి పోరాడిన రజబ్ అలీ అనేక సార్లు జైలు జీవితాన్ని అనుభవించారని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు సాధన కోసం జరిగిన పోరాటంలో రజబ్ అలీ ముందు వరుసలో నిలిచారన్నారు. కౌలు దారుల హక్కుల పోరాటం కోసం జరిగిన ఉద్యమానికి రజబ్ అలీ నాయకత్వం వహించారని పోటు ప్రసాద్ తెలిపారు. లంబాడోళ్ల రాందాస్ గా వినతికెక్కిన రజబ్ అలీ గిరిజనుల అభ్యున్నతి కోసం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. 1967, 1972, 1983, 1985, 1989, 1994 లో రెండు సార్లు ఖమ్మం నుంచి ఆ తర్వాత నాలుగు సార్లు సుజాత నగర్ నియోజక వర్గం నుంచి శాసన సభకు ప్రాతినిథ్యం వహించారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రజబ్ అలీ చూపిన మార్గాన పయనించి మతోన్మాద శక్తులను నిలువరించాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మత రుగ్మతలు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఐక్యంగా ప్రజా ఉద్యమ నిర్మాణాలను చేపట్టి రజబ్ అలీ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, సిహెచ్ సీతామహాలక్ష్మీ, తాటి వెంకటేశ్వరరావు, అజ్మీర రామ్మూర్తి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, జిల్లా నాయకులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, సైదా, చానా తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శలు

**మొదటి పేజీ తరువాయి..**



తదితర కుటుంబ సభ్యులను నామ పరామర్శించి, ఓదార్చారు. అనంతరం శ్రీనివాస నగర్ లో కుమ్మరి వెంకటేశ్వర్లు భార్య పార్వతమ్మ ఇటీవల చనిపోయారు వారి కుటుంబాన్ని కూడా నామ పరామర్శించారు. తర్వాత అల్లీపురంలో అనారోగ్యంతో బాధ పడుతున్న రావూరి సత్యం కుటుంబాన్ని, కొత్తగూడెం లో మేకపోతుల ఉపేందర్ కుటుంబాన్ని,వీడీవోస్ కాలనీలో గుర్రం భాస్కర్ రావు కుటుంబాన్ని నామ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. ఈ కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మిక్కిలినేని నరేంద్ర, టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, సైదుబాబు,మాజీ కౌన్సిలర్ మందడపు రామకృష్ణ, వీరభద్రం,రంగారావు ,రమేశ్ గౌడ్ ,చిన్న కొండలు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



# శెట్టిపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఏన్కూర్, ఏప్రిల్ 10 (విజయం న్యూస్)**

ఏన్కూరు సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావును సోమవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శించారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గత కొన్ని రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నారు. శెట్టిపల్లి త్వరగా కోలుకోవాలని మరింత ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, మేడ ధర్మారావు, భూక్య లాలు నాయక్, పఠాన్ మస్జిద్ ఖాన్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, పసుపులేటి మోహన్ రావు, సైదులు, వినోద్ కుమార్, ధర్మానాయక్, ఇసనపల్లి నాగేశ్వరరావు, సబస్టీన్, నరసింహారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలే మనిషికి ఆరోగ్యకరం..కోవూరి

**ఏన్కూర్, ఏప్రిల్ 9 (విజయం న్యూస్)**

చిరుధాన్యాల వాడకమే ఆరోగ్యానికి మంచిదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరు నాగేశ్వరరావు అన్నారు.. ఈ సంవత్సరాన్నీ ఐక్యరాజ్య సమితి చిరుధాన్యాల సంవత్సరం గా ప్రకటించిందని ప్రతిఒక్కరూ చిరుధాన్యాల ప్రాధాన్యత తెలుసుకోవాలని ఆదివారం మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండా గ్రామంలో చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించారు.. చిరుధాన్యాలు తినడం వలన మనిషి పుష్టిగా ఉండడమే కాకుండా అనారోగ్యాలు దరి చేరవని ఆయన తెలిపారు. చిరుధాన్యాల ప్రాధాన్యత పట్ల ప్రతిఒక్కరిలో చైతన్యం వస్తుందని రాబోయే రోజుల్లో చిరుధాన్యాల వాడకం పెరుగుతుందని అందువల్ల రైతులు కూడా చిరుధాన్యాలను సాగు చేసి పంటల్లో నష్టాలను తగ్గించుకోని లాబాల బాటలో పయనించాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ రాములు బానోత్ శంకర్ గుగులోట్ సంతోష్ చీనా మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు..



# సర్పంచ్ లక్ష్మిని సన్మానించిన సొసైటీ చైర్మన్

**తల్లాడ ఏప్రిల్ 10 (విజయం న్యూస్)**

జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన కుర్నవల్లి పంచాయతీ సర్పంచ్ ఆయిలూరి లక్ష్మిని సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి సోమవారం సన్మానించారు, మహిళ సాధికారతలో భాగంగా మహిళా సర్పంచుగా గ్రామపంచాయతీని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేసినందుకుగాను గ్రామపంచాయతీకి జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం అభినందనీయం అన్నారు, భవిష్యత్తులో కుర్నవల్లి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని కోరారు, ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దిన సర్పంచ్ను శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వార్డ్ మెంబర్లు సావిత్రి ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ఉన్నత పాఠశాలకు డిజిటల్ బోర్డ్ బహుకరణ

- ప్రారంభించిన శాసనసభ్యులు కందాల
- మౌలిక సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచన

**(కూసుమంచి -విజయం న్యూస్)**

చెన్నైకి చెందిన శ్రీ ఇన్ఫోటెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ సోమవారం కూసుమంచి జిల్లా పరిషత్ పాఠశాలకు రెండు లక్షల రూపాయల విలువైన డిజిటల్ బోర్డును బహుకరించింది. పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి డిజిటల్ బోర్డును ప్రారంభించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం మరియు దాతలు ఏర్పాటు చేస్తున్న మౌలిక సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డిజిటల్ మరియు ఇతర సౌకర్యాలను వినియోగించుకొని బాగా చదవాలనీ, జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను కోరారు. డిజిటల్ బోర్డు ను బహుకరించిన శ్రీ ఇన్ఫోటెక్ సొల్యూషన్స్ యాజమాన్యం యలమంచి శేషు చౌదరి గారిని, సహకరించిన చేతన ఫౌండేషన్ సంస్థను అభినందించారు. భవిష్యత్తులో కూడా పాలేరు నియోజకవర్గంలో ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.



చేతన ఫౌండేషన్ అధ్యక్షులు వెనిగళ్ళ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, పాఠశాలలకు ఫౌండేషన్ ద్వారా అనేక రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో సంస్థ కార్యక్రమాలను ఇంకా విస్తరిస్తామని దానికి కూసుమంచి పాఠశాలను కేంద్రంగా చేసుకొని పనిచేస్తామని హామీ ఇచ్చారు. కరోనా సమయంలో జిల్లా వ్యాప్తంగా వివిధ సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో కూసుమంచి మండల పరిషత్ అధ్యక్షులు బానోతు శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సర్పంచ్ చెన్నమోహన్, చేతన ఫౌండేషన్ ప్రతినిధులు ఎం సురేష్ కుమార్, డి కృష్ణారావు, రషీద్, శ్రీనివాస చారి, పాఠశాల చైర్మన్ మైమోనా ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కి వినతి...

**చంద్రుగొండ, ఏప్రిల్ 10(విజయం న్యూస్):**



అర్హులైనా పేద ఆదివాసులకు మండల కేంద్రంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆదివాసీ సంఘం జిల్లా నాయకులు కుంజా వెంకటేష్ దొర డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీపక్కు మండల ఆదివాసీలతో కలిసి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఏండ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఆదివాసీలు దరఖాస్తు చేసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అర్హత మేరకు ఆదివాసీలకు మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదివాసీ సంఘం నాయకులు తెల్లం నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# మండుటెండల్లో భద్రాచలానికి పాదయాత్ర

**ఏన్కూరు, ఏప్రిల్ 10 (విజయం న్యూస్)**

శ్రీ రాముని భక్తులు మండుటెండలో రామ నామాన్ని స్మరించుకుంటూ కాలినడకన భద్రాచలానికి బయలుదేరారు. కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన 30 మంది భక్తులు వెళ్తూ సోమవారం ఏన్కూరు కు చేరుకున్నారు. 2019 నుండి ప్రతి ఏడాది వెళుతున్నట్టు భక్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద బోయిన నారాయణ, తాండూ రాములు, గుగ్రు వెంకట్రామయ్య, కిష్టం శెట్టి సుజాత, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.





# వారంతపు సంత జరిగే రోజు బస్సులను నిలిపివేయాలి

**అశ్వాపురం ఏప్రిల్ 10(విజయం న్యూస్)**

అశ్వాపురం మండల కేంద్రంలో ప్రతి సోమవారం రోజున నిర్వహించే వారాంతపు సంత రోజున మణుగూరు ఆర్టీసీ డిపోకి చెందిన అధికారులు పాత బస్టాండ్ కు బస్సు లను పంపించడంతో సంత నిర్వాహకులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతుందని అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద, వార్డ్ మేంబర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వారంతపు సంత రోజున ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ బొమ్మ వరకు రోడ్డుకు ఇరువైపులా సంతను నిర్వహిస్తున్నామని, దానివలన బస్సులు పాత బస్టాండ్‌కు వెళ్లడం వలన వ్యాపారస్తులకి సంతకు వచ్చే ప్రజలకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా కూరగాయల వ్యాపారస్తులు, ప్రజలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాలో దిగజారుడు రాజకీయాలు:ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, ఏప్రిల్ 10 (విజయం న్యూస్) :**

గత కొంత కాలంగా జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాల పేరిట గమ్యం తెలియక,రాజకీయ పార్టీని ప్రకటించకుండా నమ్ముకున్న వాళ్ళను అయోమయానికి గురి చేస్తూ రెండు జాతీయ పార్టీలు నాకోసం చూస్తున్నాయి అనే లా దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు,అని నిన్న కొత్తగూడెం వేదికగా జరిగిన ఆత్మీయ సమ్మేళంలో బీఆర్ఎస్ ధిక్కారనేత పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పై సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే హేమాహేమీలు ఉన్నారు. వాళ్ళెవరూ సరిపోక నీకోసం ఎదురు చూస్తున్నారా..జాతీయ పార్టీలను కూడా అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ శాసనసభ స్థానాలను లను టార్గెట్ చేస్తూన్నారు,పాలేరు ఖమ్మం ,కొత్తగూడెం, లో అభ్యర్థులను ప్రకటించలేదు ఎస్సీ,ఎస్టీ సీట్లు లోనే అభ్యర్థులను ప్రకటించారు అని, ఈ సందర్భంగా ఆయన అన్నారు, తండ్రి వయస్సున్న ముఖ్య మంత్రిని ఇష్టం వచ్చినట్లుగా ఎదిపడితే అది మాట్లాడి ఎట్లగైన సస్పెండ్ చేసుకోవాలి అని చుస్తిండు అధిష్ఠానం సమన్వయంతో వుంది ప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రిని, అత్యంత అప్తుడైన కెటిఆర్ నూ టార్గెట్ చేస్తున్నావ్ రేపు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తపార్టీ పెట్టిన ఇలానే ధిక్కార స్వరం వినిపిస్తూ..క్రమశిక్షణ రాహిత్యం ప్రదర్శిస్తే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఊరుకుంటారా, అని ఆయన ప్రశ్నించారు. దేశ రాజకీయాలు ప్రభావితం చేసే శక్తి ఉన్న కేసీఆర్ ను పెద్ద ఎత్తున విమర్శించడం అంటే ఏరకమైన వైఖరి ఉందో అర్థమవుతుంది ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని విధానాలను విమర్శిస్తునావు నీ ఎందుకు ప్రాధాన్యత లేదని నీకు నువ్వే ఎప్పుడు అనుకున్నావ్, వ్యక్తిగతంగా ఎంత టార్గెట్ చేసిన కేసీఆర్ సమన్వయంతో ఉన్నారు, ఇతర జిల్లాల నుండి నాయకులను తీసుకొచ్చి కేసీఆర్ ను విమర్శిస్తున్నావు, ఇది మంచి పద్ధతి కాదని ఆయనతో పలికాడు, విధిలేని పరిస్థితుల్లో మీ ఇద్దరిపై భహిష్కరణ వేటు వేశారు, దాన్ని స్వాగతిస్తున్నాం ఇది ఎప్పుడో చేయాల్సి వుంది. మీరు ఏ పార్టీ ప్రాతిపదికన ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారో తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు, గత నాలుగేళ్లుగా మంచిగా కనపడ్డ పథకాలు.మీ నోటితోనే పొగిడి ముఖ్య మంత్రి ఆశీస్సులతో రాజకీయం గా అన్ని రకాలుగా అవకాశాలు అందిపుచ్చుకున్నావు అని ఆయన అన్నారు,, ఖమ్మం వస్తే హెలికాప్టర్ ఎక్కించుకుని తిరిగేవారు ఏ సభ జరిగిన కూడా ఖమ్మం జిల్లాలో మీకు ఇచ్చిన ప్రాధాన్యత కెటిఆర్ ఎవరికి ఇవ్వలేదు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు, రాజకీయ నాయకులు రాజకీయంగా నచ్చిన పార్టీలో వెళ్ళొచ్చు.ఆ స్వేచ్ఛ ఉంది, తెలుగుదేశం నుండి వచ్చిన మేము నిలెక్క అవకాశవాదం తో ఎప్పుడు చంద్రబాబు నాయుడు నీ విమర్శించలేదు, విదిలేని పరిస్థితుల్లో అప్పుడు ప్రజల కోరిక మేరకు పార్టీ మారాల్సి వచ్చింది మీరుకూడా ఒక పార్టి పెట్టుకోండి.. తప్పుపట్టడం లేదు.. ప్రజాస్వామ్యంలో ఆ స్వేచ్ఛ ఉంది నీకు నువ్వు గా ముఖ్యమంత్రినీ ఆకాశానికి ఎత్తి అన్నివిధాలుగ ఏ రకంగా స్టేట్ మెంట్స్ ఉన్నాయో అర్థం చేసుకోవాలి, అనీ గుర్తు చేశారు. ఒకపక్క సీతారామ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందా అంటూ..? మరోపక్క అదే ప్రాజెక్ట్ కు టెండర్లు పిలిస్తే టెండర్ వేసావ్,.?..ఏ ప్రాజెక్ట్ కూడా ఒక్కసారిగా ఏకకాలంలో పూర్తి కాదు అని మీకు తెలవదా, ఏ పార్టీకి పోవలో స్పష్టత ఉంటే ఇంకా ఘాటుగా మాట్లాడేవాళ్ళం ఏ పార్టీకి పోవాలో గమ్యం లేదు దిశ లేదు దశ లేదు. రెండు జాతీయ పార్టీలు ఎదురు చూస్తున్నాయి అంటూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నావు మీరు గతంలో పలు సందర్భాలలో తెలంగాణ కు గాడ్ ఫాదర్ కేసీఆర్ అని మీ నోటితోనే చెప్పి అమాంతం ఓవర్ నైట్ ఈ రకమైన పద్ధతి ఏరకంగా సమంజశమో అలోచిచుకోవలి, అని విజ్ఞప్తి చేస్తున్నాంఅని అన్నారు. అక్కడక్కడ కొంతమంది రాజీనామా చేస్తారు..అవి సహజం,వీళ్ళందరూ కూడా బిఅర్ఎస్ లో ఉన్న ఆ పార్టీతో నడవని వారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడవాలి అనుకునేవారు రేపు రిజైన్ చేస్తారు, కార్యకర్తలు ఎవరు కన్ఫ్యూజ్ కావద్దు మద్దతుగా రాజీనామా చేసినవాడు చివరివరకు ఆయనతో ఉంటాడని అని అడుగుతున్న, గమ్యం లేని పద్దతిలో సత్తుపల్లి నియోజకవర్గం ఉంది. సంచలనం కోసం మాత్రమే రాజీనామా స్టేట్ మెంట్స్ పనికొస్తాయి తప్ప రాజకీయ జీవితంలో బ్లాక్మెయిల్ రాజకీయాలు సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి సం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, దొడ్డ శంకర్రావు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు మోనార్క రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లురంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ భాషా, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి ఏప్రిల్ 10 (విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అందించనున్న రంజాన్ కిట్లను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లిలోని జామే మసీదు నందు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి సొంత ఖర్చులతో సత్తుపల్లి నియోజకవర్గంలోని మసీదులలో అలీం మౌజన్ లకు నూతన వస్త్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతు, రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు, రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక , పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది.ఆయన అన్నారు, ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్, అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ, క్రిస్మస్ వేడుకలు, రంజాన్ వేడుకలకు చీరల పంపిణీ చేయడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే సండ్ర కొనియాడారు, ఈ ముస్లిం మత పెద్దలు అమీర్ జానీ, ఉమర్ ఖాన్, మదీనా భాష, గ్రాండ్ మౌలాలి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోన్నార్ రఫీ, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులకు చల్లని తాగునీటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

**సత్తుపల్లి ఏప్రిల్ 10 (విజయం న్యూస్) :**

వేసవిలో ప్రయాణికుల కొరకు టి ఎస్ఆర్టిసి యాజమాన్యం చల్లని త్రాగునీటిని అందించటం గొప్ప విషయమని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సోమవారం సత్తుపల్లి బస్టాండ్ లో ప్రయాణికుల కొరకు ఏర్పాటుచేసిన కూలింగ్ ఫ్రిజ్‌ను డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించి చల్లని నీటిని అందించాలని సదుద్దేశంతో యాజమాన్యమే సొంతంగా కూలింగ్ ఫ్రిజ్జులను కొనుగోలు చేసి చల్లని నీటిని అందించడం శుభ పరిణామం అని అన్నారు. ప్రయాణికులందరూ ఆర్టీసీని ఆదరిస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంస్థపరంగా ప్రయాణికుల కొరకు అనేక మార్పులను తీసుకువచ్చిన ఎండి సజ్జనార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ ముందుంటుందని ఇలాంటి ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలని ఆయన కోరారు,. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ వి విజయశ్రీ, ఆత్మ డైరెక్టర్ సాంబశివరావు, వేణు, నాగు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాస్ రావు, కాంతారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మంచిర్యాల"ను జయప్రదం చేయండి

## మంచిర్యాల జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి

## విలేకరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మల్లు నందినివిక్రమార్క

**(ఖమ్మం ప్రతినిధి -విజయం న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క మాట్లాడుతూ ఈనెల శుక్రవారం రోజున మన నాయకులు రాహుల్ గాంధీపై అనర్హత వేటు పై నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు భట్టివిక్రమార్క మల్లు ఆధ్వర్యంలో జై భారత్ సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరుగుతుంది అనంతరం సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సత్యాగ్రహ దీక్ష కు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కెసి వేణుగోపాల్ హాజరవుతున్నారని అన్నారు. దగాపడ్డ తెలంగాణ కోసం మోసపోయిన మహిళల కోసం సీఎల్పి నేత భట్టి విక్రమార్క ఈ పాదయాత్ర చేపట్టారు.నెల రోజుల నుండి ఇంత ఎండలో నిర్వహించిన పాదయాత్ర మంచిర్యాల వరకు చేరుకుంది ఈ యాత్ర చివరి దశలో



భాగంగా భారీ బహిరంగ సభ ఉంటుంది. ఈ నెల 14 వ తేదీన మంచిర్యాలలో భారీ బహిరంగ సభ ఏర్పాటు. ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే హాజరవుతారని అన్నారు.హత్ సే హత్ జొడో యాత్రను భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి మంచిర్యాల వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలకు వ్యతిరేఖంగా ప్రభుత్వాలు చేస్తున్న ఆరాచకాలను ఎండగట్టేందుకు ఈ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ప్రజల కోసం చేపట్టిన యాత్ర కావున ఖమ్మం జిల్లా నుండి ప్రతి ఒక్కరూ వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఏఐసీసీ నుండి ఎవరో ఒకరు ఈ భారీ బహిరంగ సభకు హాజరవుతారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ కష్ట పడి తెచ్చుకున్న మన రాష్ట్రంలో కనీసం రాష్ట్ర ప్రజలకు నీళ్ళు కూడా ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కవిత లిక్కర్ స్కాంలో నిప్పు లేనిదే పోగరాధు కవిత లిక్కర్ వ్యాపారం చేయడం వలన ఎంతో మంది మహిళల పసుపు కుంకుమలతో చెలగాటం ఆడుతుందన్నారు. పేపర్ లీకేజి వ్యవహారంలో రెండు పార్టీలు కలిసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మాలోతు రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్రం, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, దొబ్బల సౌజన్య, బొట్టు బొందయ్య తదితరులు హాజరయ్యారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణలో ప్రజలందరు భాగస్వాములు కావాలి



## అధికారులకు ఆదేశించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 10(విజయం న్యూస్):**

నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బిఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హైదరాబాదులో 125 అడుగుల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జన సమీకరణ ఏర్పాట్లపై నియోజకవర్గ ఇంచార్జి అధికారులు, మున్సిపల్ కమిషనర్లులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా. బిఆర్. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 రోజున హైదరాబాదులో నవభారత నిర్మాత భారతరత్న అంబేద్కర్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో నియోజవర్గం నుండి 300 మంది పాల్గొనేలా మండలాల వారీగా జన సమీకరణ చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజకవర్గానికి ఆరు బస్సులను పాటు చేసి ప్రతి బస్సు లో ఒక లైజన్ అధికారికి కార్యక్రమంలో పాల్గొని తిరిగి మండల కేంద్రాలకు చేరేవరకు బాధ్యతలు అప్పగించాలన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్ స్థాయి అధికారులను లైజన్ అధికారులుగా నియమించాలని అన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికి బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ భోజనం, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం కోసం తీసుకెళ్లే 30 వాహనాలకు ఫ్లెక్సీలు అమర్చాలని, ఎస్కార్ట్ సిబ్బంది ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణు మనోహర్, జెడ్పి సీఈఓ వి.వి. అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, అర్టిఓ టి. కిషన్ రావు, ఏసిపి ప్రసన్న కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



